ISSN 0971-278X

# ప్రజాసాహితి

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

మే 2013
వెల : రు. 20/-



## జస్టిస్ ఓ. చిన్నపరెడ్డి

359

కథలు : సిహెచ్. మధు, పాలకొల్లు రామలింగస్వామి
వ్యాసాలు : జస్టిస్ ఓ. చిన్నపరెడ్డి, ఆలపాటి వెంకట్రామయ్య
సమీక్షలు : డా॥ శాంతి కుమార్

జనసాహితి

visit us @ www.prajaasaahithi.com

# ప్రజాసాహితి

జనసాహితి ప్రచురణ

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

సంపుటి : 36 సంచిక : 9 359 మే, 2013

గౌరవ సంపాదకుడు
నిర్మలానంద

ప్రధాన సంపాదకుడు
**కొత్తపల్లి రవిబాబు**
సంచారవాణి: 9490196890
ravibabujs@yahoo.co.in

జనసాహితి ప్రధాన కార్యదర్శి చిరునామా:
**దివికుమార్,**
divikumar1949@yahoo.com
8/28, సిమెంటు ఫ్యాక్టరీ పోస్టాఫీసు వెనుక,
లోటస్ ల్యాండ్, కేదారేశ్వరపేట,
విజయవాడ-520 003
ఇల్లు: 0866-2538890 సెల్లు: 9440167891

రచనలు, పుస్తకాలు పంపవలసిన చిరునామా
**పి.ఎస్.నాగరాజు,**
సంపాదకుడు
7-15-17, న్యూ కాలనీ,
ప్రశాంతి విద్యానికేతన్ ఎదురుగా,
శ్రీకాకుళం-532001,
సంచారవాణి: 9441913829

| | |
|---|---|
| వ్యక్తులకు సం॥ చందా | రు. 200-00 |
| ఐదేళ్లకు చందా | రు. 1000-00 |
| సంస్థలకు సం॥ చందా | రు. 400-00 |

చందాలు పంపవలసిన చిరునామా
ప్రజాసాహితి
30-7-6, అనపర్తివారివీధి
అన్నదాన సమాజం రోడ్డు, దుర్గాఅగ్రహారం
విజయవాడ-520002
ఫోన్: 9490196890

**చందాలు, విరాళాలు**
మనియార్డరు, డి.డి.ల. ద్వారా పంపండి.
చిరునామా స్పష్టంగా తెలియ జేయాలి.
డి.డి.లపై 'ప్రజాసాహితి, విజయవాడ' అని రాయండి

ముఖచిత్రం : న్యాయమూర్తి ఓ.చిన్నపరెడ్డి
2వ అట్ట : చిన్నపరెడ్డి స్మృతిలో...నిఖిలేశ్వర్
3వ అట్ట : ఆంధ్రమహాసభ వివరాలు
4వ అట్ట : ప్రకటన

| | | | |
|---|---|---|---|
| ✦ సంపాదకీయం | : తొలి ఆంధ్రమహాసభకు వందేళ్ళు | | 3 |
| ✦ కథలు | : నిత్యగాయాల కడలి | - పాలకొల్లు రామలింగస్వామి | 5 |
| | : తెలుగు | - సిహెచ్.మధు | 27 |
| ✦ గురజాడ | : సంఘ సంస్కరణ పతాక-గురజాడ | - మందరపు హైమవతి | 9 |
| ✦ వ్యాసాలు | : పునరుద్ధరణవాద ప్రతిఘటన వర్గపోరాటంలో భాగంగా సాగాలి | - జస్టిస్ ఓ.చిన్నపరెడ్డి | 11 |
| | : ప్రపంచీకరణపై అద్దేపల్లి సంధించిన అస్త్రాలు-డా॥జోస్యుల క్రిష్ణబాబు | | 19 |
| | : నన్ను ప్రభావితం చేసిన పుస్తకాలు | - డా॥దేవరాజు మహారాజు | 21 |
| | : 'పాకుడురాళ్ళు' నవలకు ముందుమాట- ఆలపాటి వెంకటరామయ్య | | 34 |
| ✦ పుస్తక సమీక్షలు | : కాస్త 'కదిలించే', 'కాలక్షేప' కదంబం - డా॥ శాంతికుమార్ | | 42 |
| ✦ కవితలు | : ప్రధాన ఆదినారాయణ(8); మహమ్మద్‌ఖాన్, సిరికి స్వామినాయుడు(18); మల్లెల చంద్రరావు(23); వల్లభాపురం జనార్ధన(31); మన శ్రీను(40); బండి రుక్మిణీప్రసన్న(41); సత్యప్రకాశ్ అకేలా, ఉప్పెన(43) | | |
| ✦ ధారావాహికలు | : పాశ్చాత్య సాహిత్య పరిచయం-33 - స్విన్‌బర్న్, ఆస్కార్ వైల్డ్ | | 30 |
| | రచన : అప్టన్ సింక్లైర్ అనువాదం: ముక్తవరం పార్థసారథి | | |
| | : మానవ సమాజ పరిణామం: ప్రాచీన చరిత్ర: 5- డా॥ ఆర్కే | | 35 |
| ✦ బాలసాహితి | : బి.వి.ఎన్.స్వామి, సిహెచ్.క్రాంతి, ఎల్.సంధ్య, వి.విశ్వతేజ, ఎ.ప్రియాంక భూపాల్, | | 24-25 |
| ✦ స్పందన | : 'ఈగ'కు జాతీయ పురస్కారం | - అడిదం సుదర్శనరావు | 23 |
| | : ఒక రొమాంటిక్ క్రైమ్ కథ, బస్‌స్టాప్ | - కోలా అశోక్ | 39 |
| ✦ శీర్షికలు | : మన తెలుగును రక్షించుకుందాం | - డి.నటరాజ్ | 26 |
| | : సాహిత్య పత్రికల ప్రారంభ సంపాదకీయాలు - సమీక్ష | | 32 |
| | : కొంచెం సరదాగా...బొందితో వైకుంఠం | - డి.ఆర్. ఇంద్ర | 16 |
| | : ముప్పైఏళ్ళ క్రితం ప్రజాసాహితి | | 33 |
| | : ఈ పుస్తకాలు అందాయి | | 46 |
| | : చైతన్యవాహిని | | 44 |
| | : సంభాషణం:మరోసారి విశ్వమోహనరెడ్డి- దివికుమార్ | | 38 |
| ✦ సంతాపం | : నుస్రత్ మొహియుద్దీన్ | | 2 |
| ✦ అక్షరనివాళి | : మద్దుకూరి చంద్రశేఖరరావు | - సింగంపల్లి అశోక్‌కుమార్ | 48 |

డి.టి.పి., కవర్ కలర్ డిజైన్ : ప్రగతి గ్రాఫిక్స్, విజయవాడ

# సంపాదకీయం

# తొలి ఆంధ్రమహాసభకు వందేళ్ళు !

**మనుషుల** జీవితానికి 'నూరేళ్ళు నిండటం' అనే తెలుగు జాతీయ మిచ్చే అర్థం చరిత్రకు అన్వయం కాదు. కారణం, చరిత్ర నిరంతరం ప్రవాహ సదృశ్యమైనది. అనంతకాలగమనంలో మనగలిగేది. నూతనమైన అభివృద్ధి రూపాలను పొందేది. నూరేళ్ళ క్రితపు చారిత్రక ఘటనగా తర్వాత కాలపు చరిత్రకొక మలుపుగా 1913 మే 26న బాపట్లలో జరిగిన తొలి ఆంధ్ర మహాసభను గుర్తు చేసుకుందాం. నూరేళ్ళక్రితం బాపట్లలో జరిగిన తొలి ఆంధ్రమహాసభ, 1922లో హైదరాబాదులో ఏర్పడిన 'ఆంధ్ర జనసంఘం' 1930లో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన మెదక్‌జిల్లా జోగిపేటలో (నిజాం రాజ్యంలో) జరిగిన తొలి ఆంధ్రమహాసభ తెలుగుకు పర్యాయపదంగానే 'ఆంధ్ర' శబ్దాన్ని వినియోగించాయి. వీరోచిత తెలంగాణా రైతాంగ పోరాటాన్ని నడిపిన 'సంగం' ఆంధ్ర మహాసభకు పర్యాయపదమే.

ప్రపంచంలో ఏ జాతి సమూహమైనా, వారు మాట్లాడే భాష అయినా ఆకస్మికంగా, కొద్దికాలంలో రూపొందినవీ, నిలదొక్కుకున్నవీ కావు. తెలుగుజాతి వేల యేండ్ల పరిణామంలో ఎన్నో, సామాజిక కుదుర్ల నుండి రూపొందిన అనేక తెగలు, కులాల సమ్మిళిత సమూహం. విశాల ప్రదేశంలో నిలకడకలిగిన మానవ సముదాయాలుగా సుదీర్ఘకాలం శ్రమిస్తూ తమ అవసరాలను ఉత్పత్తి - పంపిణీ చేసుకుంటూ, అందుకవసరమైన భాషను, సంస్కృతినీ సృజించుకుంటూ చారిత్రక క్రమంలో ఇది అభివృద్ధి చెందింది. శాతవాహనులు, కాకతీయులు, విజయనగర రాజులు కుతుబ్‌షాహిల పరిపాలనా కాలాల్లో తెలుగుజాతి ఒకే పరిపాలనా ప్రాంతంగా మనగలిగింది. రాచరిక యుగంలో రాజ్యాలు, సామ్రాజ్యాలుగా, తిరిగి సామ్రాజ్యాలు రాజ్యాలుగా మారటం ఒకజాతిగా అభివృద్ధిచెందే క్రమానికి ఆటంకమయ్యాయి. రాచరిక యుగంలో జాతీయ చైతన్య భావనకు అవసరమైన, 'పారిశ్రామిక సరుకుల మార్కెట్టు' తెచ్చే ఉమ్మడితనానికి బలమైన ప్రాతిపదిక ఏర్పడదు. మనకది బ్రిటీషు సామ్రాజ్యవాదుల కేంద్రీకృత వలస పాలనాకాలంలో ఏర్పడింది. సమస్త భారత జాతులను దోపిడీ పీడనలకు గురిచేస్తూ అణచివుంచుతున్న వలసపాలనకు నిరసనగా జాతీయోద్యమం పెల్లుబికింది. 1905లో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ఉధృతంగా ఎగసిన 'వందేమాతరం' ఉద్యమం తెలుగు ప్రజానీకాన్ని కూడా కదిలించింది. అప్పటికే హైదరాబాదులో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం, హనుమకొండలో 'రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయం' ఏర్పడి వున్నాయి. వివిధ భారతీయ జాతులలో అంతరంగిక సంస్కరణకు అంతర్మథనాలు సంఘ సంస్కరణోద్యమాలతో పాటు భాషా, సాహిత్య రూపాలలో అవి సాగుతున్నాయి. జాతీయభాషలలో దినపత్రికలు వస్తున్నాయి. తెలుగులో తొలిగా బొంబాయి నుండి 'ఆంధ్రపత్రిక', మచిలీపట్నం నుండి 'కృష్ణాపత్రిక' తర్వాత కాలంలో హైదరాబాదు రాష్ట్రం నుండి 'నీలగిరి' 'తెనుగు' 'గోలకొండ' పత్రికలు వెలువడ్డాయి. అటు ఉమ్మడి మదరాసు రాష్ట్రంలోనూ, ఇటు హైదరాబాదు నిజాం సంస్థానంలోనూ తెలుగుజాతికీ, భాషకూ తగిన గుర్తింపు గౌరవంలేని రోజుల్లో సరిగా వందేళ్ళ క్రితం (26 మే 1913) బాపట్లలో తొలి ఆంధ్రమహాసభ జరిగింది. నాటి జాతీయోద్యమానికీ చైతన్యానికీ కొన్ని పరిమితులు వుండినా తెలుగుభాష, విద్య, జాతీయవికాసం పట్ల ఆకాంక్షలనది ప్రతిబింబించింది. ఆ మహాసభ మూడు విషయాలను ముందుకు తెచ్చింది. 1. ఆంధ్రులకొక ప్రత్యేక భాష, సంస్కృతి కలదనీ, 2. ఆంధ్రులకొక విశ్వవిద్యాలయం అవసరమనీ 3. మొత్తం దేశాన్ని భాషల ప్రయుక్తంగా పునర్నిర్మాణం చేయాలనీ! మరొక 5 సంవత్సరాలలోనే 1918లో భారత జాతీయ కాంగ్రెసులో ఆంధ్రరాష్ట్ర కమిటీని తెలుగువారు సాధించుకున్నారు. నాటి హైదరాబాదు రాష్ట్రంలో 1938దాకా స్టేట్ కాంగ్రెస్ నిర్మాణం జరగలేదు. అక్కడ బోధనా, పాలనాభాషగా ఉర్దూ ఉండేది.

తెలంగాణంలో ఆంధ్ర జాతీయోద్యమం గ్రంథాలయాల ఏర్పాటుకి ప్రయత్నాలు, కనీస పౌరహక్కులైన వాక్, సభా పత్రికాస్వాతంత్ర్యాలకు ఆందోళనలు, తెలుగువారికి తెలుగులోనే విద్య గరపాలనే కోర్కెలతో ఆరంభమై వివిధ దశలుగా ఉద్యమం సాగింది. అదే ఆ తర్వాత కాలంలో (1940వ దశకంలో) నిజాం పాలనకు, ఫ్యూడల్ దొరతనానికి వ్యతిరేకంగా మహోద్యమంగా, రైతాంగ సాయుధపోరాటంగా కార్చిచ్చులా ఎగసింది.

1917లో సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టుల నాయకత్వాన విప్లవం విజయవంతమైన పిమ్మట దాని ప్రభావంతో భారత జాతీయోద్యమంలో భాగంగా తెలుగునాట అది మధ్యతరగతి నుండి రైతు, కూలీల, కార్మికుల, చేతివృత్తిదార్లలోకి, బ్రిటీషు వలస పాలకులకు సాంఘిక పునాదిగా వున్న జమిందారీ, భూస్వామ్య వ్యవస్థల పునాదులలోకి శ్రామికవర్గ ఉద్యమంగా విస్తరించింది.

మొత్తం భారతదేశమే వలసపాలకుల బ్రిటీషు ఇండియాగానూ, బ్రిటీషువారి సైనిక రక్షణలో గల రాజుల, నవాబుల, సంస్థానాధీశుల ఇండియాగానూ వుండిన కాలంలో సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమానికి, ఫ్యూడల్ వ్యతిరేక ప్రజాస్వామికోద్యమం జమిలిగా రూపొందే క్రమాన్ని అవి తీసుకున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలలో వలస పాలకుల కోరలు తమ అటవీప్రాంతాల్లోకి విస్తరించటానికి వ్యతిరేకంగా ఆదివాసీలు అప్పటికే అనేకానేక తిరుగుబాట్లు చేశారు. ఉవ్వెత్తున సాగిన సహాయ నిరాకరణోద్యమానికి (1921) సమాంతరంగా అదే కాలంలో కేరళలో మోప్లా రైతాంగ తిరుగుబాటు, ఆంధ్రాలో అల్లూరి శ్రీరామరాజు నాయకత్వాన ఆదివాసీల తిరుగుబాటు కొమరంభీమ్ నాయకత్వాన నిజాం పాలనపై గోండుల తిరుగుబాటూ సాగాయి. ఈ అన్ని ఉద్యమాల నుండి ఆదివాసీల, మహిళల, దళితుల, మైనారిటీల సమస్యలన్నింటికీ మార్గదర్శకమైన నూతన ప్రజాస్వామిక పరిష్కారం ముందుకొచ్చింది. అనేకానేక జాతులుగా వుండిన భారతదేశీయ సమాజానికి స్వయం నిర్ణయాధికారం గల వివిధ జాతుల సమాఖ్యలో భాగంగా 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' ప్రత్యామ్నాయంగా నిలిచింది.

తెలంగాణలో నిజాం ప్రభుత్వానికీ, దానికి పునాదిగా గల ఫ్యూడల్ శక్తులకూ వ్యతిరేకంగా, మిగిలిన తెలుగునాట జమీందారీ, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా సాగిన మహోజ్జ్వల పోరాటాలు తెలుగుజాతిని

ప్రపంచపటంలోనే గుర్తింపు పొందేవిగా చేశాయి. అర్ధవలస- అర్ధఫ్యూడల్ వ్యవస్థనుండి బయట పడటానికి తెలుగుజాతికి తోడ్పాటు నివ్వకపోగా వారి పోరాటాన్ని రక్తపుటేరుల్లో ముంచిన ఘన చరిత్ర నాటి కేంద్ర పాలకులకుంది; దేశీయ ఫ్యూడల్‌శక్తులకుంది.

విశాల భారతసమాఖ్యలో భాగంగా స్వయం నిర్ణయాధికారం గల, తెలుగు జాతీయ రాజ్యం వుండాలనే ఒక విస్పష్టమైన ప్రజాస్వామిక ఆకాంక్షను నాడు అణచివేశారు. విశాలాంధ్ర అనేది ప్రజారాజ్యంగాకాక, భాషాప్రయుక్త రాష్ట్రమైంది. ప్రపంచ రాజ్యాల చరిత్ర చూసినా, మన దేశీయ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర చూసినా సామ్రాజ్యవాదపు దోపిడీ పీడనలనుండి బయటపడలేని జాతులు పరాధీనంగా బతుకులు వెళ్ళదీయక తప్పదని రుజువవుతుంది. 155 ఏళ్ళ ఇటీవలి చరిత్రంతా వివిధ భారత జాతుల ప్రజలు తమ అంతర్గత వైరుధ్యాలను-వర్గ, కుల, లింగ అసమానత్వాలను - పరిష్కరించుకుని, "కులమతాలు లేని బలమైన జాతిగా మార్చద లిచినాము మానవులము" అని గుర్రం జాషువా చెప్పినట్టు అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష మనకు అర్థమవుతుంది. అయితే గత 66 ఏళ్ళ చరిత్ర, మరీ ముఖ్యంగా సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు భారత పాలకులు, రాష్ట్ర పాలకులు లొంగిపోయిన ఇటీవలి 22 ఏళ్ళ చరిత్ర మనల్ని వికాసం వైపుకే నడిపిస్తోందా? ప్రపంచబ్యాంకుకు ఆర్థికంగా, రాజకీయంగా పరాధీనులమైనాము. సామాజికంగా కుల, మత, ప్రాంత విద్వేషాలు పెచ్చరిల్లుతున్నాయి. సాంస్కృతికంగా క్షీణ, పతన, నీచ, నికృష్ట విలువల విషాద జీవనాన్ని రుద్దాయి. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ శక్తులూ, వాటికి లొంగి పోయిన పాలకవర్గాలూ, దోపిడీ వ్యవస్థలను ప్రజలు ప్రశ్నించకుండా పక్కదారి పట్టించే నీచమైన కుట్రలతో వున్నారు. అయినా ప్రజలు సంఘటితంగానూ, అసంఘటితంగానూ, నిర్మాణాత్మకంగానూ, యాదృచ్ఛికంగానూ పోరాడుతూ వున్నారు. ఆదివాసీలు దళితులూ, మహిళలూ, రైతుకూలీలు, కార్మికులు, విద్యార్థి, యువజనులూ తమ తమ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నారు. భూ పరాయీకరణకూ అధిక ధరలకూ నిరుద్యోగానికీ, ప్రాంతీయ అసమానతలకూ, సాంఘిక అణచివేతలకు, అవినీతికీ, తాగబోయించే విధానాలకూ, సాంఘిక అణచివేతలకు తెలుగుభాష అణచివేతకు వ్యతిరేకంగా వివిధ వర్గాల ప్రజలు నిరసన గళమెత్తుతున్నారు.

ఇంకా నిరంతర ఆందోళన తప్ప కనీస జీవన భద్రతను పొందలేని స్థితిలోనే అత్యధిక ప్రజానీకమున్నారంటే నూరేళ్ళ చరిత్రలో మనం సాధించిన అభివృద్ధి ఫలితాలేమయినట్టు? వందేళ్ళనాడు ఒక విశ్వవిద్యాలయమైనా కావాలనే కోర్కెతో మొదలైతే నేడు ప్రైవేటు రంగంతో సహా వందకుపైగా విశ్వవిద్యాలయాలున్నాయి. అయినా సగంమంది ఇంకా నిరక్షరాస్యులున్నారు. ఇంజనీరింగు విద్యపేరిట బహుళజాతి కంపెనీలకు వేలమంది మేధోశ్రమజీవులను అందించటానికి, లక్షలాది మందిని నిరుద్యోగులుగా, వెట్టిచాకిరీ కూలీలుగా మార్చటం కొనసాగుతోంది.

ప్రపంచ జనాభాలో 5వ వంతు వున్నా, ఆధునిక వైజ్ఞానిక పరిశోధనారంగంలో, నూతన ఆవిష్కరణల్లో భారతదేశం(తెలుగుజాతి) ఎక్కడ వుంది? స్వతంత్ర పునాదులులేని ఆర్థిక-పారిశ్రామిక వ్యవస్థలో మేధావులు కూడా కూలీలవుతారు. మన ప్రజల జీవితాలను మెరుగుపరచలేని పరిశోధనలు, విదేశీశక్తుల హస్తగతమవుతాయి.

సాగునీరు లభించక లక్షలాది ఎకరాలు బీడుపడివుంటున్నాయి. వ్యవసాయాన్ని జీవనవృత్తిగా మృతి చెందిస్తున్నారు. బహుళజాతి కంపెనీల పాచికల ముందు రైతాంగం పంట పంటకూ ఓటమి పాలవుతున్నారు. సెజ్జులపేరిట నిర్వాసితులవుతున్నారు. ఆత్మహత్యలు, కిడ్నీలమ్ముకోవటాలూ, ప్రయోగశాల పశువులుగా వలసలుపోయి వెట్టిచాకిరీ కూలీలుగా మారుతున్నారు. కార్మికులు సాధించుకున్న హక్కులు కూడా కోల్పోతుండగా వేతన బానిసత్వపు సంకెళ్ళు ఇంకా బిగుసుకుంటున్నాయి. ఆడపిల్లను కనాలంటే భయం. మగపిల్లవాడు మృగాడవుతాడేమోనని ఆందోళన. జాతి నిర్మాణానికి ముఖ్యమైన అడ్డంకిగా వున్న 'కులం'ను వదిలించుకోలేకపోగా వివక్షలూ, కులతత్వాలూ వెర్రితలలు వేస్తున్న స్థితిలోనే వున్నాం. అభివృద్ధి పేరిట ఆదివాసీల జీవన విధ్వంసం కొనసాగుతూనే వుంది.

దేశమంటే, జాతి అంటే పిడికెడుమంది సంపన్నులు కాదు. కోట్లాది శ్రమజీవులు. వారి జీవన భద్రత. జనంమీద కాక ధనంమీద భక్తిగల దోపిడీ పాలకవర్గాలూ వారి పరాధీన పరిపాలనావిధానాలే నేటి మన దురవస్థకు మూలకారణం.

వీటన్నింటి నడుమా ప్రత్యేక తెలంగాణా-సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమాలూ, నినాదాలూ వున్నాయి. 57 ఏళ్ళ ఆంధ్రప్రదేశ్ తెలుగు జాతిని ఐక్యంగా ఉంచలేకపోతోంది. దానికిగల ముఖ్యకారణం అభివృద్ధి ఫలాలు కొందరికే దక్కటం, కోట్లాదిమంది పాలిట అభివృద్ధి అనేది విధ్వంసంగా సాగటం. జాతి వికాసానికి బదులు సంక్షోభంలోకి రోజురోజుకూ కూరుకుపోవటం. ఇన్నేళ్ళ తెలుగు పాలకులు సామ్రాజ్యవాదులకు లొంగిపోయిన కేంద్ర పాలకుల విధానాలకు అడుగులకు మడుగులొత్తటం. కులంతోసహా కాలంచెల్లిన ఫ్యూడల్ దోపిడీ వ్యవస్థలను వాటి సంస్కృతులను కాపాడుకుంటూ రావటం. నేటి రాష్ట్రంలో సాగుతూ వస్తున్న ఈ ప్రజావ్యతిరేక విధానాలే-సామ్రాజ్యవాద ప్రపంచీకరణకు జోహుకుంలు పలికే కేంద్ర పాలకులకు లొంగి బతికే విధానాలే. తెలుగుజాతి సమగ్రాభివృద్ధికి ఆటంకంగా వున్నాయి. "సమైక్య" రాష్ట్రం కొనసాగినా, విడిపోయి వేరు రాష్ట్రాలుగా ఏర్పడినా ఈ దుస్థితి మారదు. మొత్తంగా తెలుగుజాతి వికాసానికి వంద సంవత్సరాలనాడు ఆటంకమైవుండిన సామ్రాజ్యవాద భూస్వామ్యశక్తులే నేటికీ అవరోధమై పట్టి పల్లార్చుతున్నారన్న సంగతిని గ్రహించటం నేటికైనా అవసరం. దేశాలు సామ్రాజ్యవాదం నుండి స్వాతంత్ర్యాన్ని ఇప్పటికీ కోరుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల ద్రవ్యపెట్టుబడిదార్ల బహుళజాతి కంపెనీల దోపిడీ అణచివేతలనుండి వెనుకబడిన జాతులు విముక్తిని కోరుతున్నాయి. మహిళలు పితృస్వామిక అణచివేతలనుండీ దళితులు - నిమ్నవర్గాలు, అగ్ర కులాధిపత్య వివక్షలనుండీ, మైనారిటీలు మెజారిటీ మతోన్మాద శక్తుల దాడులనుండీ, ఆదివాసీలు తమ జీవన విధ్వంస కర్తలనుండీ, పీడిత ప్రజానీకమంతా అధిక ధరలు, అవినీతి, అణచివేతల రాజ్యహింసల నుండీ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలనూ, విముక్తినీ కోరుతున్నారు. భారత ప్రజలు నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కోరుతున్నారు.

మరో నూరేళ్ళకైనా తెలుగుజాతి సమున్నతంగా వికసించాలంటే నేటి అర్ధవలస-అర్ధఫ్యూడల్ వ్యవస్థనుండి నిజమైన విముక్తి చెందకుండా సాధ్యపడదనేదే జరిగిన వందేళ్ళ చరిత్రా చెబుతోంది. ✤

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1749**

* * *

**Read other issues of Praja Sahiti Magazine@**

**http://kinige.com/kbrowse.php?via=author&id=58**